# జలావరణం(Hydrosphere)

## మహాసముద్రాలు

1. భూమి ఉపరితలంపై విశాలమైన ప్రాంతాలను కప్పి ఉండే ఉప్పునీటి పొర?

జ. మహాసముద్రం

2. ప్రపంచంలోని మొత్తం నీటిలో మహా సముద్రాలు ఎంత శాతం నీటిని కలిగి ఉన్నాయి?

జ. 97.2 శాతం

3. భూమి ఉపరితలంపై ఉన్న నిమ్నోన్నతులను సరిచేసి నునుపైన ఉపరితలంగా చేస్తే ఏమౌతుంది?

జ. భూగోళం మొత్తాన్ని 3650 మీ. లోతైన ఓ మహా సముద్రం కప్పేస్తుంది.

4. ఎవరెస్టు శిఖరాన్ని మెరియానా అఖాతంలో పడవేస్తే?

జ. 2 కి.మీ కంటే ఎక్కువ లోతులో మునిగిపోతుంది

5. మెరియానా అఖాతం లోతు?

జ. 11.304 కి.మీ.

6. ప్రపంచంలో కెల్ల అతి లోతైన ప్రాంతం ?

జ. మెరియానా అఖాతం

7. ప్రపంచంలోకెల్ల అతి పెద్ద మహా సముద్రం?

జ. పసిఫిక్ మహా సముద్రం

8. పసిఫిక్ మహా సముద్రం విస్తీర్ణం?

జ. 165,063,000 చ.కి.మీ

9. విస్తీర్ణంలో అతి చిన్న మహా సముద్రం?

జ. ఆర్కిటిక్ మహా సముద్రం

10. ఆర్కిటిక్ మహా సముద్రం విస్తీర్ణం?

జ. 14,900,000 చ.కి.మీ

11. ఆర్కిటిక్ మహా సముద్రానికి మరో పేరు?

జ. ఉత్తర మహాసముద్రం

12. అట్లాంటిక్ మహా సముద్రం విస్తీర్ణం?

జ. 84,133,000 చ.కి.మీ

13. హిందూ మహా సముద్రం విస్తీర్ణం?

జ. 65,522,000 చ.కి.మీ

14. అంటార్కిటిక్ (దక్షిణ) మహాసముద్రం విస్తీర్ణం?

జ. 32,248,000 చ.కి.మీ

15. ప్రతి సంవత్సరం ఎంత సముద్ర జలం ఆవిరి రూపంలో వాతావరణాన్ని చేరుతుంది?

జ. 3,30,000 ఘ.కి.మీ(అంచనా)

16. సముద్రపు నీరు తాగడానికి, వ్యవసాయానికి ఎందుకు పనికిరాదు?

జ. అనేక లవణాలు(ఉప్పు) కలిసి ఉంటాయి

17. ఓ ఘ.కి.మీ. సముద్ర జలంలో ఎంత లవణాలు కలిసి ఉంటాయని అంచనా?

జ. 41 మి.టన్నులు

18. మహా సముద్రాల్లో ఉన్న మొత్తం లవణ పదార్థాలతో భూభాగాన్ని కప్పితే ఎన్ని మీటర్ల మందమైన పొర ఏర్పడుతుంది?

జ. 153 మీ.

19. ఓ కి.గ్రా. బరువైన సముద్ర జలంలో ఎన్ని గ్రాముల లవణాలు ద్రావణ రూపంలో ఉంటాయి?

జ. 35 గ్రా.

20. 35 గ్రా. లవణాల్లో క్లోరిన్, సోడియం కలపి ఎంత ఉంటుంది?

జ. 30గ్రా.

SAKSHI

21. లవణీయత అంటే?

జ. సముద్ర జలాల్లో కరిగి ఉన్న లవణ పరిమాణం

22. సముద్ర జలాల సరాసరి లవణీయత వెయ్యి వంతుల నీటిలో ?

జ. 33 నుంచి 37 శాతం

23. సముద్ర జలాల సాధారణ లవణీయత?

జ. 35 శాతం

24. సముద్ర జలాల లవణీయతను ప్రభావితం చేసే అంశాలు?

జ. నదుల కలయిక మంచు కరుగుట వర్షపాతం ఉష్ణోగ్రత

25. ఓ ప్రాంతం ఉష్ణోగ్రత పెరిగితే ఆ ప్రాంతంలో సముద్ర లవణీయత ?

జ. పెరుగుతుంది

26. అతి తక్కువ లవణీయత కలిగిన సముద్రం?

జ. బాల్టిక్ సముద్రం(7.2 శాతం)

27. భూ మధ్య రేఖా ప్రాంతంతో పోల్చినప్పుడు ఆయనరేఖా ప్రాంతంలో సముద్ర జలాల లవణీయత?

జ. ఎక్కువగా ఉంటుంది

28. అత్యధిక లవణీయత కలిగిన సముద్రం?

జ. ఎర్ర సముద్రం(41శాతం)

29. సముద్ర జలాల లవణీయత పెరిగితే సముద్ర జల సాంద్రత?

జ. పెరుగుతుంది

30. సముద్రం లోతుకు వెళ్లే కొద్ది సాంద్రత?

జ. పెరుగుతుంది

31. సముద్ర జలాల ఉపరితల ఉష్ణోగ్రత వేటి మధ్య మారుతూ ఉంటుంది?

జ. –2డిగ్రీ సెంటీగ్రేడ్ నుంచి 29 డిగ్రీ సెంటీగ్రేడ్

32. సముద్ర జలాల ఉష్ణోగ్రత ఎంతకు తగ్గినప్పుడు మంచు ఏర్పడుతుంది?

జ. –2డిగ్రీ సెంటీగ్రేడ్

33. సముద్ర జలాల ఉష్ణోగ్రత, లవణీయతల్లో వ్యత్యాసాలను ఎక్కడ గుర్తించవచ్చు?

జ. ఉపరితలాల్లో మాత్రమే

34. వెచ్చని సముద్ర ప్రవాహాలు ఏ వైపునకు ప్రవహిస్తాయి?

జ. ధృవాల వైపునకు

35. శీతల సముద్ర ప్రవాహాలు ఏ వైపునకు ప్రవహిస్తాయి?

జ. భూమధ్య రేఖ వైపునకు

36. సముద్ర ప్రవాహాల అతి ముఖ్యమైన ఫలితం?

జ. లోతైన సముద్రజలం ఉపరితలపు సముద్ర జలంలో కలవడం

37. సముద్ర లోతుల నుంచి నీరు పైకి ఉబకడం ప్రధానంగా ఏ తీరప్రాంతాల్లో సంభవిస్తుంది?

జ. పెరూ, కాలిఫోర్నియా, మారిటేనియా

38. చేపలకు ఆహారంగా ఉపయోగపడే జీవ పదార్థం?

జ. ప్లాంక్టన్

39. వాయువ్య ఐరోపా ప్రాంతాల్లో చలికాలపు ఉష్ణోగ్రతలు ఆయా అక్షాంశ ప్రాంతాల్లో ఉండాల్సిన ఉష్ణోగ్రతల కంటే అధికంగా ఉండేందుకు కారణం?

జ. ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్ ఉష్ణప్రవాహం

40. దక్షిణ అమెరికా, ఆఫ్రికా ఖండాల పశ్చిమ తీరాల్లో ఉష్ణమండల ఎడారులు ఏర్పడటానికి కారణం?

జ. పపెరూ మరియు బెంగ్వేలా శీతల ప్రవాహాలు

41. నౌకామార్గంలోకి మంచుకొండలను, పొరలను చేరవేస్తూ నౌకాయానానికి అవరోధాలు ఏర్పరస్తున్న ప్రవాహాలు?

జ. లాబ్రడార్, తూర్పు గ్రీన్‌లాండ్ ప్రవాహాలు

42. వెచ్చని, శీతల ప్రవాహాలు కలవడం వల్ల ఫలితం?

జ. దట్టమైన పొగమంచు ఏర్పడుతుంది

43. సముద్ర కెరటం ఎత్తైన భాగాన్ని ఏమంటారు?

జ. శృంగం

44. సముద్ర కెరటం పల్లపు భాగం?

జ. ద్రోణి

45. సునామీలను ఏ విధంగా పిలుస్తారు?

జ. వేలా తరంగాలు

46. సూర్యచంద్రుల గురుత్వాకర్షణ ప్రభావంతో సముద్రాల నీటి మట్టాల్లో ఏర్పడే హెచ్చు తగ్గులు?

జ. పోటుపాటులు

47. భూమిపై సూర్యుని గురుత్వాకర్షణ శక్తి చంద్రుని గురుత్వాకర్షణ శక్తిలో ఎంత శాతం?

జ. 46.6

48. ఏదైనా ప్రాంతంలోని సముద్రజలాలు పొంగడానికి ప్రధాన కారణం?

జ. ఆ ప్రాంతంలో రేఖాంశంపైన చంద్రుడు నడినెత్తిపై ఉండటం

49. చంద్రుడు భూమిని ఓ సారి చుట్టి రావడానికి ఎంత సమయం పడుతుంది?

జ. 24 గంటల 52 నిమిషాలు

50. అష్టమినాడు సూర్యుడు, చంద్రుడుల స్థానం భూమితో పోల్చినప్పుడు ఎలా ఉంటుంది?

జ. ఒకదానికొకటి లంబంగా

51. పోటుపాటుల మధ్య భేదం అతి తక్కువగా ఉండే అష్టమినాడు ఏర్పడే అతి చిన్న తరంగాలు?

జ. లఘువేలా తరంగాలు

SAKSHI

52. అతి పెద్ద తరంగాలైన పర్వవేలా తరంగాలు ఏ రోజుల్లో ఏర్పడతాయి?

జ. అమావాస్య, పౌర్ణమి

53. ప్రపంచంలో ఇప్పటివరకు నమోదయిన అత్యధిక వేలా పరిమితి ఎంత?ఎక్కడ?

జ. 16 మీ, తూర్పుకెనడాలోని ఫండీ అఖాతం

54. సముద్రంలో అతి తక్కువలోతు కలిగిన భాగాన్ని ఏమంటారు?

జ. ఖండతీరపు అంచు

55. ఖండ తీరపు అంచు గరిష్ట లోతు?

జ. 200 మీటర్లు

56. మొత్తం సముద్ర భూ తలంలో ఖండ తీరపు అంచు ఎంత శాతం ప్రాంతాన్ని ఆక్రమిస్తుంది?

జ. 7.5

57. సముద్ర జలాల్లో మునిగిన ఖండం తీరప్రాంతం?

జ. ఖండ తీరపు అంచు

58. ఖండ తీరపు అంచులో వాలు ఒక్కసారిగా పెరిగిన ప్రాంతం?

జ. ఖండతీరపు వాలు

59. సముద్ర భూ తలంలో ఖండతీరపు వాలు ఆక్రమించే భూమి శాతం?

జ. 8.5

60. సముద్ర భూ తలంలో ఖండతీరపు వాలు తర్వాత విశాలంగా వాలు తక్కువగా ఉండే ప్రాంతం?

జ. ఆగాధ సముద్ర మైదానం లేదా సముద్రపు ద్రోణి

61. సముద్ర భూ తలంలో అగాథ సముద్ర మైదానాలు ఎంత శాతం భూ భాగాన్ని ఆక్రమిస్తున్నాయి?

జ. 65

62. అగాథ సముద్ర మైదానాలు సుమారుగా ఎంత లోతు ఉంటాయి?

జ. 4000 మీటర్లు

63. భూమి ఉపరితలంపై కన్పించే అనేక భూ స్వరూపాలను పోలిన పర్వత శ్రేణులు, కొండలు సముద్ర భూతలంలో ఎక్కడ ఉంటాయి?

జ. అగాథ సముద్ర మైదానాలు

64. సముద్ర భూ తలం మీద ఏర్పడే అతి లోతైన గాడులు?

జ. అగాథాలు

65. చేపలు, రొయ్యలు, ముత్యపు చిప్పలు, పీతలు, వివిధ రకాల సముద్ర ఆహారాలు లభించే సముద్ర భూతల ప్రాంతం?

జ. ఖండ తీరపు అంచు

66. పెట్రోలియం, ముత్యాలు లభించే సముద్ర భూతల ప్రాంతం?

జ. ఖండ తీరపు అంచు

67. సముద్ర జనిత నిక్షేపాలు ఎక్కడ లభిస్తాయి?

జ. అగాధ సముద్ర భూతలం

68. అత్యధిక అగాథాలు కలిగిన మహా సముద్రం?

జ. పసిఫిక్

69. మానవుల ఆహారంలో సముద్రాల నుంచి దొరికే మాంసకృతుల శాతం?

జ. 17 శాతం

70. ప్రపంచ వాతావరణంలో 25% వరకు ప్రాణవాయువు సముద్రంలోని వేటి ద్వారా లభిస్తుంది?

జ. ఆల్గె, ఫైటోప్లవం

71. భూ గోళంలో ఎంత శాతం భాగాన్ని జలావరణం ఆక్రమించింది?

జ. 70.78 శాతం

72. పసిఫిక్, అట్లాంటిక్, హిందూ మహా సముద్రాలు కలిసి ఎంత శాతం జలాన్ని కలిగి ఉన్నాయి?

జ. 90 శాతం

73. ఉత్తరార్ధ గోళ విస్తీర్ణంలో సముద్రాల శాతం?

జ. 61 శాతం

74. దక్షిణార్ధ గోళ విస్తీర్ణంలో సముద్రాల శాతం?

జ. 81 శాతం

75. సముద్రాల లోతును కొలిచే సాధనం?

జ. ప్రతిధ్వని గభిరతా మాపకం

76. సముద్రాల సరాసరి లోతు?

జ. 3,800 మీటర్లు

77. అట్లాంటిక్ మహాసముద్రంలో లోతైన ప్రాంతం?

జ. పోర్టోరిక్

78. హిందూ మహాసముద్రంలో లోతైన ప్రాంతం?

జ. జావా

79. సముద్రాల్లో ఎక్కడైనా మూడువైపులా విశాల భూభాగం ఆక్రమిస్తే దానిని ఏమంటారు?

జ. అఖాతం

80. ఎక్కడై ఓ భూభాగంలోకి సముద్ర భాగం ప్రవేశిస్తే అది?

జ. సింధు శాఖ

81. భూ మధ్య రేఖా ప్రాంతంలో సూర్య కిరణాలు నిట్టనిలువుగా పడినప్పటికి ఆయన రేఖా ప్రాంతాలతో పోలిస్తే ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటానికి కారణం?

జ. అధిక వర్షపాతం

82. లాబ్రడార్ శీతల ప్రవాహం వల్ల ఏ సముద్ర పశ్చిమ తీరంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి?

జ. అట్లాంటిక్

83. అమెరికా పశ్చిమ తీరంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటానికి కారణం?

జ. కాలిఫోర్నియా శీతల ప్రవాహం

84. దక్షిణాఫ్రికా పశ్చిమ తీరంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటానికి కారణం?

జ. బెంగువెలా శీతల ప్రవాహం

85. వేటి ప్రభావం వల్ల కాలిఫోర్నియా, మొరాకో తీరంలో ఎక్కువ వేడి, వర్షపాతం ఉంటుంది?

జ. పశ్చిమ పవనాలు

86. 'పారసీక' సింధు శాఖ ఏ సముద్రంలో ఉంది?

జ. మధ్యధరా సముద్రం

87. జోర్డాన్ దేశంలో ఉన్న మృత సముద్ర లవణీయత?

జ. 237%

88. 'కరబగస్ సింధుశాఖ' ఏ సముద్రంలో భాగం?

జ. కాస్పియన్ సముద్రం

89. సముద్రపు కెరటం రెండు శృంగాలు లేదా ద్రోణుల మధ్య దూరాన్ని ఏమంటారు?

జ. తరంగ దైర్ఘ్యం

90. శృంగం అగ్రభాగం నుంచి లోతైన భాగం వరకు ఉన్న ఎత్తును ఏమంటారు?

జ. తరంగడోలా పరిమితి

91. తీరప్రాంతాల్లో నిక్షేపించిన దిబ్బలను ఏమంటారు?

జ. బీచ్

92. తీరానికి సమాంతరంగా అక్కడక్కడ కోసిన పదార్థాలు నిక్షేపించిన వాటిని ఏమంటారు?

జ. బారియర్ బీచ్

93. పోటుపాటుల వల్ల కలిగే నీటి మట్టపు భేదాన్ని ఏమంటారు?

జ. వేలాపరిమితి

94. ప్రతి చోట, రోజూ 2 సార్లు పోటులు లేదా 2 సార్లు పాటులు సంభవించడానికి కారణం?

జ. భూభ్రమణం

95. రెండు పోటులు లేదా రెండు పాటుల మధ్య కాల పరిమితి?

జ. 12 గంటల 26 నిమిషాలు

96. ఓ పోటుకి తర్వాత పోటుకి మధ్య కాల పరిమితి?

జ. 6 గంటల 16 నిమిషాలు

97. సముద్ర జలాల మీద సూర్యుని పోటుపాటుల ఉత్పాదక శక్తి?

జ. 4 రెట్లు

98. సముద్ర జలాల మీద చంద్రుని పోటుపాటుల ఉత్పాదక శక్తి

జ. 9 రెట్లు

99. అమావాస్య, పౌర్ణమి రోజుల్లో సూర్య, చంద్రుల ఆకర్షణ శక్తి?

జ. 9 + 4 = 13 రెట్లు

100. శుద్ధ, అష్టమి రోజుల్లో సూర్య, చంద్రుల ఆకర్షణ శక్తి?

జ. 9 – 4 = 5 రెట్లు

101. బ్రిస్టల్ ఛానల్‌లో వేలా తరంగం ఎత్తు?

జ. 13 మీటర్లు

102. ఫండీ అఖాతంలో వేలా తరంగం ఎత్తు?

జ. 21 మీటర్లు

103. యంగ్‌ట్సికియాంగ్ నది ముఖద్వారం వద్ద వేలా తరంగం ఎత్తు?

జ. 41 మీటర్లు

104. సముద్ర ప్రవాహాలు ఏర్పడటానికి కారణాలు?

జ. గురుత్వాకర్షణ, భూభ్రమణం, పవనాలు, పీడనం, అవపాతం, సౌరశక్తి, లవణీయత సాంద్రత, పీడన, ఉష్ణోగ్రతల మార్పులు, ఖండాల ఆకృతి, ఋతువుల మార్పులు

SAKSHI

105. S ఆకారంలో ఉండే మహా సముద్రం?

జ. అట్లాంటిక్

106. అట్లాంటిక్ మహా సముద్రం ఏ ఖండాల మధ్య ఉంది?

జ. ఉత్తర, దక్షిణ అమెరికా, ఐరోపా, ఆఫ్రికా

107. ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో భూమధ్య రేఖకు సమాంతరంగా $5^0 – 25^0$ ఉత్తర అక్షాంశాల మధ్య ప్రవహించే ఉష్ణ ప్రవాహం?

జ. ఉత్తర భూమధ్యరేఖా ప్రవాహం

108. మెక్సికో సింధు శాఖలోనికి ప్రవేశించి $37^0$ అక్షాంశం వరకు ప్రవహించే ఉష్ణప్రవాహం?

జ. గల్ఫ్‌స్ట్రీమ్

109. ఉత్తర అట్లాంటిక్ ప్రవాహం ఏ తీరం వెంట ప్రవహిస్తుంది?

జ. బ్రిటిష్ దీవులు, నార్వే పశ్చిమ తీరం

110. $40^0$ ఉత్తర అక్షాంశ ప్రాంతంలో పోర్చుగల్ తీరం వద్ద రెండు పాయలుగా మారి ఒకటి ఉత్తర దిశగా రెండోది దక్షిణం దిశగా ప్రవహించే ప్రవాహం?

జ. కెనరీ శీతల ప్రవాహం

111. లాబ్రడార్ శీతల ప్రవాహం ఎక్కడ ఉంది?

జ. లాబ్రడార్ ద్వీపకల్పం, న్యూఫిండ్ లాండ్‌కు ఆగ్నేయంగా

112. ఏ ప్రవాహాల మూలంగా న్యూఫిండ్ లాండ్ తీరం వద్ద మత్స్య గ్రహణ స్థలంగా పేరు పొందింది?

జ. గల్ఫ్‌స్ట్రీం ఉష్ణప్రవాహం, లాబ్రడార్ శీతల ప్రవాహం

113. 'గ్రాండ్ బ్యాంక్' అంటే?

జ. న్యూఫిండ్ లాండ్ తీరం వద్ద ఏర్పడిన వివిధ చేపల సముదాయం

114. దక్షిణ అట్లాంటిక్ సముద్రంలో భూ మధ్యరేఖా వెంట ఆగ్నేయ వ్యాపార పవనాల వల్ల పశ్చిమ దిక్కుగా పయనించే ఉష్ణ ప్రవాహం?

జ. దక్షిణ భూమధ్యరేఖా ప్రవాహం

115. బ్రెజిల్ సమీపం నుంచి ప్రవహించే ప్రవాహం?

జ. బ్రెజిల్ వేడినీటి ప్రవాహం

116. $40^0$ ల అక్షాంశం వద్ద బ్రెజిల్ వేడి నీటి ప్రవాహం పశ్చిమ పవనాల వల్ల తూర్పువైపు తిరిగి ప్రవహించే ప్రవాహం?

జ. పశ్చిమ పవన ప్రవాహం లేదా దక్షిణ అట్లాంటిక్ ప్రవాహం

117. పశ్చిమ పవన ప్రవాహం ఆఫ్రికా నైరుతి తీరాన్ని చేరి ఉత్తర దిశగా ప్రవహించేది?

జ. బెంగ్యులా శీతల ప్రవాహం

118. పసిఫిక్ మహా సముద్రానికి సంబంధించిన ఉష్ణ ప్రవాహం?

జ. ఉత్తర భూమధ్యరేఖ ప్రవాహం, కురోషియా, ఉత్తర పసిఫిక్, ఉత్తర ఆస్ట్రేలియా, దక్షిణ పసిఫిక్

119. పసిఫిక్ మహా సముద్రానికి సంబంధించిన శీతల ప్రవాహాలు?

జ. పశ్చిమ పవన, కాలిఫోర్నియా, ఓయాషివో, పెరూ, దయాషియా

120. మొజాంబిక్ ఉష్ణప్రవాహం ఏ సముద్రానికి చెందింది?

జ. హిందూ మహాసముద్రం

121. హిందూ మహాసముద్రంలోని శీతల ప్రవాహం?

జ. ఆస్ట్రేలియా ప్రవాహం

122. ప్లవకాలు అంటే?

జ. సముద్ర జీవరాశులు

123. ఫైటో ప్లవకాలు అంటే?

జ. వృక్ష సంబంధ జీవరాశులు

124. జూప్లకవాలు అంటే?

జ. జంతు సంబంధ జీవరాశులు

125. సముద్ర అడుగు భాగాన నివశించే జీవులు?

జ. బెంథాస్

126. ‘ఫోరామెనిఫెరా’ అనే తెగ ఏ జాతికి చెందింది?

జ. నత్త

127. సముద్రాల లోతులో నివసించే చేపలను ఏమంటారు?

జ. దెమర్‌సెల్

128. గుండ్రంగా ఉండే దెమర్‌సెల్ చేపకు ఉదాహరణ?

జ. కాడ్ మెడక్

129. సమతలంగా ఉండే దెమర్‌సెల్ చేపలకు ఉదాహరణ?

జ. మృబట్, ప్లెయిన్

130. కంకర, గులకరాళ్లు, స్టీల్‌లతో కూడుకొని ఉన్న సముద్ర నిక్షేపాలు?

జ. భూజనిత నిక్షేపాలు

131. సముద్ర వృక్ష, జంతు రాశుల అవక్షేపాల నుంచి ఏర్పడినవి?

జ. స్రావలాలు

132. ఐరన్ ఆక్సైడ్, ఎర్ర రంగు ఓకర్ పదార్థాల వల్ల ఏర్పడేది?

జ. సింధూర బంకమన్ను

133. సింధూర బంకమన్ను (ఎర్రమట్టి) ఏర్పడేందుకు దోహదపడేవి?

జ. షార్క్ కోరలు, వేల్స్ ఎముకలు, ఐస్‌బర్గ్‌లు తెచ్చిన పదార్థాలు, ఉల్కలు, భూకంప ధూళి దుమ్ము

134. ఐరన్ సల్ఫైడ్, కార్బన్ సంబంధ పదార్థాల వల్ల ఏర్పడేవి?

జ. నీలి మట్టి

135. సముద్ర తీర ప్రాంతాల్లో నదులు కలిసే ప్రాంతాల్లో గ్లూకోనైట్ పదార్థ సంఘటనం వల్ల ఏర్పడే మట్టి?

జ. పచ్చ మట్టి